@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | మంగళవారం 05, నవంబర్ 2024 | పేజీలు: 04

# మహాంకాళి దేవేందర్..
# ప్రజాసేవలో యుగేంధర్



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-నవంబర్ 4:

"సేవ చేయడం వేరు.. సేవ చేస్తున్నట్లు నటించడం వేరు. పదవుల కోసం పరుగులు పెట్టి పార్టీ మారేది కొందరైతే.. పార్టీ ఏదైన పది మందికి మంచి చేయాలనే తపన తలంపుతో కొందరుంటారు. ఆ కోవలో మహాంకాళి దేవేందర్ ఒకరు. తనను ఎవరు గుర్తించకున్నా నలుగురికి ఏదో చేయాలని తహతహలాడే మంచి మనస్సున వ్యక్తి. తను చిన్నతనం నుండే ఇతరులకు ఏదో ఒకటి సేవ చేయటం ఆయన నైజం. రాష్ట్ర సాధనకు సాగిన పోరాటంలో దేవేందర్ తనదైన శైలిని ప్రదర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన మిత్రులతో కలిసి సీమాంధ్రులకు నిరసన సెగ అంచింటేవాడు."

కోరిన కోర్కెలు తీరుకునేందుకు భక్తులు గుడిచుట్టు ప్రదక్షణలు చేస్తారు. మరి కొందరు పొర్లుదండాలు చేస్తారు. కానీ... ఇక్కడ మహాంకాళి దేవేందర్ తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధనకై వినుత్న రీతిలో తొర్రూర్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి తొర్రూరు సెంటర్ వరకు సుమారుగా 2 కిలోమీటర్లు మోకాళ్లపై నడిచి నిరస న తెలిపారు. ఆయన చేసిన ఈ సాహ సానికి అప్పట్లో ఉద్యమకారులే ఆశ్చర్యపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రెండు కిలోమీటర్లు నడిచిన ఘనత మహాంకాళీ దేవేందర్‌కే దక్కింది. ఆ సందర్భంగా ఆయనను పలువురు ఉద్య మకారులు, వివిధ రాజకీయ నాయకులు అభినందించారు. తన స్వగ్రామమైన తొర్రూరు డివిజన్‌లోని మాటేడులో ఒక పర్యాయం ఉపసర్పంచ్‌గా పనిచేసి ఆ పదవికే వన్నె మిగతా 2లో..

- తెలంగాణ సాధనకై మోకాళ్లపై నడక
- నిస్వార్థ సేవకు, నిజాయితికి మారుపేరు
- గుర్తింపు ఇవ్వకున్నా.. గుర్తించుకునే సేవలు..
- తొర్రూర్ డివిజన్‌లో దళిత నాయకుడిగా మంచి గుర్తింపు
- మాటేడు గ్రామంలో క్యాడర్ ఉన్న నాయకుడుగా గుర్తింపు
- ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి న్యాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేస్తాం : మాహంకళి దేవేందర్






## 8న సీఎం రేవంత్
# పాదయాత్ర

- మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రగా చేసేందుకు సిద్ధం
- మూసీ పరివాహక ప్రజల వద్దకు
- పలు అభివృదిద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 04:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సీఎం సిద్ధమయ్యారు. మిగతా 2లో..

## రాహుల్‌కి ప్రజల దగ్గరకు
# వెళ్లే దమ్ముందా?



- కాంగ్రెస్ ఏడాది పాలనలో పదేళ్ల విధ్వంసం
- ఏడాదిలోనే అన్నివర్గాలను రోడ్డెక్కించిన ప్రభుత్వం
- వైఫల్యాలు చిత్రగుప్తుడి చిట్టా అంతా ఉన్నాయి
- మీ అనుమతితోనే అదానీతో దోస్తీ, మూసీ ప్రాజెక్ట్ చేపడుతున్నారు..
- బీఆర్ఎస్ నేత కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 04:

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో పదేళ్ల విధ్వంసం జరిగిందని.. తెలంగాణ ప్రజలు పిలిస్తే క్షణాల్లో వస్తానన్న రాహుల్ గాంధీ ఇన్నాళ్లు ఎక్కడ దాక్కుకున్నారని లేఖలో కేటీఆర్ ప్రశ్నించారు. గాంధీ భవన్‌కు కాదు.. ప్రజల దగ్గరకు వెళ్లే దమ్ముందా అని అడిగారు. ఆరు గ్యారెంటీలు, 420 మిగతా 2లో..

## తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులు
# భాగస్వాములవ్వాలి
## పాఠశాలలు, కళాశాలల్లో డ్రాప్‌ఔట్స్‌ను తగ్గించాలి

- ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులతో సీఎం ఇంటరాక్ట్
- ఆహారం కాస్మెటిక్ ఛార్జీలు పెంచినందుకు సీఎంకు విద్యార్థులు ధన్యవాదాలు
- పాఠశాలలు, కళాశాలల్లో డ్రాపౌట్‌లను తగ్గించాలి
- డ్రగ్స్ గంజాయి సమాజానికి పెద్ద ముప్పు
- విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాధ్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 04:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచిన నేపథ్యంలో, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని పిలిపించి, విద్యార్థి సంఘం సంక్షేమం కోసం ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నందుకు సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థుల బృందం సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసాన్ని సందర్శించింది. డైట్, కాస్మోటిక్ మిగతా 2లో..





## మాజీ మంత్రి అనుచరుడి
# రౌడీయిజం

- టోల్ ప్లాజా చెల్లించమన్నందుకు సిబ్బందిపైదాడి చేసిన తీగల దయాకర్
- సింగరాజుపల్లి టోల్ ప్లాజా వద్ద దాడిలో రుసుము చెల్లించమని కోరిన సిబ్బందిపై విచక్షణారహితగా దాడి చేసిన తీగల దయాకర్
- తీగల దయాకర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి: టోల్ ప్లాజా సిబ్బంది

దేవరుప్పుల, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 04:

దేవరుప్పుల మండలం అధ్యక్షుడు తీగల దయాకర్ తన కారులో జనగామకు వెళ్తుండగా సింగరాజుపల్లి వద్ద టోల్ ప్లాజా సిబ్బంది తీగల దయాకర్ కారులో బ్యాలెన్స్ ఉంది రుసుము చెల్లించాలని తీగల దయాకర్ కు టోల్ ప్లాజా సిబ్బంది చెప్పడంతో బిఆర్ఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ రౌడీయిజాన్నీ ప్రదర్శిస్తూ టోల్ ప్లాజా క్యాబిన్‌లోకి ప్రవేశించి సిబ్బందిపై దాడికి పాల్పడ్డ సంఘట న ఆదివారం చోటుచేసుకుంది. టోల్ ప్లాజా సిబ్బందిపై దుర్భాషలాడుతూ నేను బీఆర్ఎస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనుచరుడను నా కారునే ఆపుతావా అంటూ టోల్ ప్లాజా సిబ్బందిని అసభ్య పదజాలంతో దూశిస్తూ టోల్ ప్లాజా సిబ్బందిపై బీఆర్ఎస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తో పాటు కారుబోతుల సందీప్, బొందుగుల సోమన్న, దాట్ల యాకన్నలు నలుగురు రౌడీయిజాన్ని మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
మంగళవారం 05, నవంబర్ 2024

# మాహాంకాళి దేవేందర్..
# ప్రజాసేవలో యుగంధర్





(మొదటి పేజీ తరువాయి..)

తెచ్చాడు.మాటేడు అంబేద్క ర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షు డిగా ఉండి యవతను చ్కెతన్య పరుస్తూ... అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.విద్యాకమిటీ చ్కెర్మన్‌గా పనిచేసి పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కరించారు. మాటేడు కాలనీ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడు. కమ్యూనిటీ హాల్ మరియు ఎస్సీ కాలనిలో వాటర్ ప్లాంట్ నిర్మాణంనకు అప్పటి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులతో మాట్లాడి నిధుల మంజూరుకు కృషి చేశాడు. అయితే ఇంకా కమ్యూనిటీ హాల్ పూర్తి కాలేదు. నిధుల కొరత వల్ల అర్ధంతరంగ ఆగిపోయింది.ఇలా మహాంకాళీ దేవేందర్ అనేక సమాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నాడు. బీఆర్ఎస్ పార్టీలో ఆవిర్భావం నుండి పనిచేస్తూ...పెద్దగా పదవులను ఆశించలేదు, అనుభవించలేదు. తనను ఎవరు గుర్తించిన, గుర్తించకపోయినా పార్టీలో నిజాయితిగా పనిచేస్తూ పార్టీ పెద్దల మన్నలను పొందదు బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించలని తలపెట్టిన క్రమంలో మాటేడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించాలని ఆ పార్టీ పెద్దలు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పరిశీలించి కాలనీలో సుమారుగా 50 ఇండ్లను వారి వారి స్వంత స్థలంలోనే నిర్మించడం జరిగింది. కానీ ఇప్పటికీ వరకు అవి ప్రారంభోత్సవానికి గత ప్రభుత్వం నిర్లక్షం వలన నోచుకోలేదు. ఈ విషయంపై కొందరు కాలనీ వాసులను పలకరించగా...ఇండ్లు నిర్మించిన ఫలితం లేకుండ పోయిందని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇవ్వడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నీరు పేదలకు అందరి ద్రాక్ష లాగా మిగిలిపోయాయి... ఆ ప్రభుత్వం పోయినా... కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోన్కెన తమకు ఇండ్లు నిర్మించిన ఇండ్లను ఇవ్వాలి అని కాలని వాసులు కోరుతున్నారు. కాలనీ వాసులే కాకుండ మాటేడు గ్రామంలో దాదాపుగా 70 శాతం మంది మాహాంకాళీ దేవేందర్‌పై సదాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆయన మంచి ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి అని,తను ఏద్కెన చేయాలనుకుంటే ఆ పని పూర్తి అయ్యే వరకు విశ్రమించడని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయంలో పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము చేపట్టిన ప్రతి కార్యక్రమం ను ప్రజలలోకి తీసుకెళ్తూ పార్టీ కోసం తన క్యాడర్ తో నిరంతర కృషి చేస్తున్నాడు మాటేడు గ్రామమే కాకుండ తొర్రూర్ డివిజన్‌లో చాలా గ్రామాల ప్రజలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది.ఇలా నిజాయితిగా, ఉత్సహంగా పనిచేసే నాయకులు ఏ పార్టీలో ఉన్నా, పార్టీకి, ప్రజలకు ఒకరకంగా ఉపయోగమని పలువురు భావిస్తున్నారు.

### పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

ఈ సందర్భగా నేటి ఫోకస్ న్యూస్ తో దేవేందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో ఏ రోజు పట్టించుకోలేదు అని అన్నారు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి న్యాయకత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు అందుకనే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రహించి కాంగ్రెస్ పార్టీ లో ఝాన్సీ రెడ్డి సమక్షంలో చేరడం జరిగింది అని ఝాన్సీ రెడ్డి మరియు యశస్వినీ న్యాయకత్వంలో పార్టీ కోసం నిరంతరం సైనికుల్లా పని చేస్తామని దేవేందర్ అన్నారు, మరియు రానున్న గ్రామ పంచయతీ ఎన్నికల్లో నియోజకవర్గం లో ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి న్యాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తూన్నమని ధీమా వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్తి కి అభ్యర్థులే కరువు అయ్యారని ఎద్దవ చేశారు.



## మాజీ మంత్రి అనుచరుడు
# రౌడీయిజం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శిస్తూ టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి చేశారు.టోల్ ప్లాజా సిబ్బంది పై దాడికి పాల్పడి,రౌడీలా వ్యవహరించిన తీగల దయాకర్ తో పాటు వారి అనుచరులపై దాష్టికాన్ని అహంకారాన్ని నిలువరించాలని, బీఆర్ఎస్ పార్టీ దేవరుప్పల మండల అధ్యక్షుడిగా ఉండి ఇలా వ్యవహరించడం సరికాదని స్థానిక ప్రజలు టోల్ ప్లాజా సిబ్బంది మండిపడుతున్నారు ఇలాంటి సంఘటనలు మరో సారి జరగకుండా వారిపై చట్టరీత్యాలు చర్యలు తీసుకోవాలని టోల్ ప్లాజా సిబ్బంది ప్రజలు అధికార యంత్రాంగాన్ని కోరుతున్నారు. నాకు సహకరిస్తున్న నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి నియోజక వర్గ ముఖ్య నాయకులకు మండల నాయకులకు గ్రామ నాయకులకు నా వెంట ఉన్న మా కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.

# అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

హైదరాబాద్ ప్రతినిధి, (తొలిక్రాంతి)-నవంబర్ 04:
మండలంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఈసందర్భంగా గ్రామాల వారీగా ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, వరదల వల్ల నష్టపోయిన కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైనంపల్లి గ్రామంలోని పాఠశాల వద్ద సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరగా, జనవరి మాసంలో మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ క్రింద పాలేరు అసెంబ్లీ పరిధిలో సెంటీమీటర్ కూడా వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ఎక్కడైనా ఇళ్లు పోతుంటే ఇందిరమ్మ ఇళ్ల క్రింద మంజూరు చేస్తామని, అవసరమైతే ఇంటి పట్టాలు కూడా మరోచోట అందిస్తామని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు చెల్లింపులు సైతం మార్చి నాటికి పూర్తి చేస్తామని అన్నారు. పాలేరు అసెంబ్లీలోని నీటి వనరులలో పూర్తి స్థాయిలో చేప పిల్లలను విడుదల కార్యక్రమం వారాంతం నాటికి పూర్తి కావాలని అన్నారు. వెటర్నరి డాక్టర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతి వారం కనీసం 3 సార్లు పర్యటించాలని అన్నారు. గీత కార్మికులకు అవసరమైన మేర కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఎం. వెంకటాయ పాలెంలో రైతులు డిడి లు చెల్లించారని వెంటనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు వరద సహాయం అందించేందుకు ఎకరానికి 600 రూపాయల లంచం ఇవ్వాలని కొంత మంది అధికారులు అడిగిన్నట్లు సమాచారం అందిందని, దీనిపై సమగ్రంగా విచారించి నివేదిక సమర్పించాలని మంత్రి ఆర్డీఓను ఆదేశించారు. ఇందులో పాల్గొన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి రైతు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జనవరి నెల నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తామని, దీని ద్వారానే రేషన్, రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మాత్రమే పంపిణీ చేయాలని, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ఉంటుందని అన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణంలో
# భాగస్వాములు కావాలి



(మొదటి పేజీ తరువాయి..)

ఛార్జీలు పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సమస్యలను అడిగి తెలుసుకున్న విద్యార్థులు తమ సొంత హాస్టల్ భవనాలను నిర్మించాలని కోరారు. త్వరితగతిన స్పందించిన సీఎం స్థానిక అధికారుల నుంచి భూమిని సేకరించి సొంత హాస్టల్ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైంది. ప్రజా ప్రభుత్వం త్వరలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను ప్రవేశపెడుతుంది. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఐటీఐలను ఏటీసీలుగా (అధునాతన సాంకేతిక కేంద్రాలు) మార్చనున్నారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. డ్రాపౌట్‌లను పాఠశాలల్లో చేర్పించేందుకు యువజన సంఘాలు చొరవ చూపాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రాపౌట్‌లను తగ్గించాలి. ఇది యువత యొక్క అతిపెద్ద బాధ్యత యువత విద్యను నిర్లక్ష్యం చేయవద్దు. డ్రగ్స్ గంజాయి సమాజానికి పెద్ద ముప్పు ప్రమాదం. యువత డ్రగ్స్ బారిన పడకూడదు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. రాజకీయ నేతల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు యువత మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యం. విద్యావంతులు ఎల్లప్పుడూ ప్రయోజనం పొందుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవ చేసేవారే మన సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేందుకు బృంద చర్చలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

## 8న సీఎం రేవంత్
# పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది. ఈ నెల 8న కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం వైటీడీఏ, జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు సీఎం. తరువాత మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షించనున్నారు.

కాగా.. ఇటీవల మూసీకి సంబంధించి బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడే బీఆర్ఎస్ నేతలు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రయత్నాలు చేయడం, మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేకంగా ప్రాజెక్టు కోసం డిజైన్ కూడా చేశారు. అయితే ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనను సీఎం తప్పుబట్టారు. మూసీ సుందరీకరణపై సూచనలు ఇవ్వాలని.. అంతే కానీ ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. మూసీ మురికిలో ఉండేందుకు ప్రజలెవరూ సుముఖంగా లేరన్నారు. అక్కడున్న వారికి న్యాయం చేసేందుకు సూచనలు ఏమన్నా ఇవ్వాలని.. అంతే కానీ ఆందోళనలు చేయడం తగదన్నారు. ప్రజలంతా మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాడపల్లి నుంచి తాను చేస్తున్న పాదయాత్రకు కలిసి రావాలని.. నల్గొండ జిల్లా ప్రజలు మూసీ ప్రక్షాళనను కోరుకుంటున్నారా లేదా అని వారినే అడిగి తెలుసుకుందామని సవాల్ విసిరారు. అనట్లుగానే ఈనెల 8 నుంచి మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్రను చేసేందుకు సిద్ధమయ్యారు సీఎం రేవంత్.

## రాహుల్ గాంధీకు ప్రజల దగ్గరకు
# వెళ్లే దమ్ముందా?

(మొదటి పేజీ తరువాయి..)

హామీల పేరుతో మోసం చేసినందుకు తెలంగాణ ప్రజలకు ముందు క్షమాపణ చెప్పు. ఏడాదిలోనే అన్ని వర్గాలను రోడ్డెక్కించిన ఘనత మీ ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. పదేళ్లలో ఘనంగా అభివృద్ధి చెందిన తెలంగాణకు విచ్చేస్తున్న రాహుల్ గాంధీ, పచ్చగా ఉన్న తెలంగాణ మీ ఏడాది పాలనలోనే ఏ విధంగా వందేళ్ల విధ్వంసానికి గురైందో మీ రాక సందర్భంగా ఒక్కసారి మీకు గుర్తు చేయదలుచుకున్నాను. ఎన్నికలకు ముందు తెలంగాణలో ఏ పిల్లాడికి కూడా కష్టమొచ్చిన సరే ఇలా పిలుస్తే అలా వస్తానని చెప్పి తీరా గద్దెనెక్కిన తర్వాత మా ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా ఒక్కరంటే సమాజంలో అన్ని వర్గాలను నయవంచనకు గురిచేశారు. ఒక్కటంటే ఒక్క మాట కూడా నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేశారు. మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను హింసించే పులకేసి మాదిరిగా హింసిస్తుంటే ఏమీ తెలియనట్లుగా నటిస్తూ ఢిల్లీలో గప్‌చుప్ అయిపోయారు. అధికారంలో వచ్చిన మరుసటి రోజు నుంచే మీ నయవంచన స్వరూపం ఎలా ఉంటుందో ప్రజలకు రుచి చూపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అంటూ ఊదరగొట్టిన మీరు మూడు వందల రోజులు దాటినా సరే వాటిని అమలు చేయటం చేతకాక చేతులేత్తేశారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో చిక్కుకొని తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు విలవిలాడుతోంది. అభయ హస్తం అని నమ్మబలికి భస్మాసుర హస్తం తో తెలంగాణ ప్రజలను నిండా ముంచారు. ఒక్కటా, రెండా ఈ ఏడాదిలో మీ పార్టీ పాలన వైఫల్యాలు చిత్ర గుప్తుడి చిట్టా అంతా ఉన్నాయి. నమ్మించి మోసం చేయటమనే నైజం కాంగ్రెస్ పార్టీ నరనరాల్లోనే ఉంది. ఆరు గ్యారంటీలు, అభయ హస్తం అంటూ ఇక్కడి ప్రజలను మోసం చేసేందుకు ముందుగా ఢిల్లీ నుంచి వచ్చి నాంది పలకింది మీరే. యథా రాజా తథా ప్రజా అన్నట్లు ఆ తర్వాత మీ బాటలోనే ఇక్కడి నాయకులు నడుస్తున్నారు. ఆరు గ్యారంటీల అమలు బాధ్యత నాది అని చెప్పిన మీరు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువైపు తొంగి కూడా చూడలేదు. 300 రోజులైనా ఒక పరిమిత ఉచిత బస్సు మినహా ఒక్క గ్యారంటీని అమలు చేయలేని అసమర్థత మీది. రైతులకు రుణమాఫీ అని చెప్పి సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదు. కానీ మీ జాతీయ కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్‌లో మాత్రం పూర్తి రుణమాఫీ చేసేశామంటూ సిగ్గులేకుండా అబద్దాలను ప్రచారం చేసుకున్నారు. ఒక్క రుణమాఫీయే కాదు రైతు భరోసాను ఎత్తగొట్టారు. బోనస్‌ను బోగస్ చేశారు. కనీసం రైతులు పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని దద్దమ్మల మాదిరిగా తయారయ్యారు. నమ్మి ఓటు వేసినందుకు ఒక్క వర్గం కాదు తెలంగాణలోని సబ్బండ వర్గాలను మోసం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న మీ తీరును సమాజం గమనిస్తోంది. అన్ని వర్గాల సంక్షేమ మా బాధ్యత అంటూ ఎన్నికల కు ముందు పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కానీ ఇప్పుడు అన్ని వర్గాల సంక్షేమాన్ని నాశనం చేసే పనిని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ సాధించింది ఏంటంటే సబ్బండ వర్గాలను రోడ్డెకించటమే. నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు, అంగన్ వాడీలు, పోలీసులు ఇలా అన్ని వర్గాల వాళ్లు ప్రతి రోజు రోడ్లపై ధర్నాలు, నిరసనలు చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా పోలీసులను పోలీసులతోనే కొట్టించిన ఘనత మీకే దక్కుతుంది. అన్ని వర్గాల ప్రజలను మోసం చేయటమే క్షమించారని తప్పంటే.. అది చాలదన్నట్లుగా గెలిపించిన ప్రజలను హింసిస్తున్నారు. సాధారణంగా ప్రజల బాధలను తీర్చటం పాలకుల బాధ్యత. ప్రజలను బాధించటం ఎంత మాత్రం కాదు. కానీ మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హింసించే పులకేసి మాదిరిగా తయారయ్యాడు. మూసీ, హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నాడు. హైడ్రా, మూసీ పేరు చెబితినే ప్రజలు హడలిపోయే పరిస్థితి తీసుకొచ్చారు. ప్రజలకు గూడు కట్టిస్తామంటూ నమ్మబలికి వాళ్ల గూడును చెదరగొట్టిన గొప్ప పాలన మీ ప్రభుత్వానిది. పేద, మధ్య తరగతి ప్రజలను ఇళ్లను కూలగొడుతుంటే వాళ్ల చేసిన ఆర్తనాదాలు మీకెందుకు వినబడలేదు. తెలంగాణలో చిన్న పిల్లాడు పిలిచినా వస్తా అని బీరాలు పలికినా మీరు ఇన్నాళ్లు ఎక్కడ దాక్కున్నారు. స్వయంగా అశోక్ నగర్‌కు వచ్చి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలకు నాది భరోసా అని చెప్పి ఆ నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు సిగ్గు అనిపించటం లేదా?.

# ఎన్యూమరేటర్లను సుశిక్షితులను చేయాలి





## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్షులు కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సర్వే చేసేందుకు ఎన్యుమరెటర్లుగా ఉపాధ్యాయులను నియమించడంతో సోమవారం మధ్యాహ్నం నుండి అన్ని మండలాలు మున్సిపాలిటీల్లో ఎన్యూమరెటర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సమావేశ మందిరం, మదనపూర్ మండలానికి సంబంధించిన రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

సర్వే చేయడంలో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా అవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని ఎన్యుమారేటర్లను సూచించారు. ఎన్యుమరెటర్లకు కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. సర్వే నమూనా ఫారాలు అందరికీ ఇవ్వడం జరిగిందని, వీటితో పాటు సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ ఎన్యూమారెటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి కేటాయించిన ఎన్యూమరెటర్ బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలని సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు.

సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆరోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు , మున్సిపల్ కమిషనర్ కు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డాట నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

ప్రతి ఎన్యుమారేటర్ కు తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరిలు, మున్సిపల్ వార్డు అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరెటర్లకు చూపించాలని ఆదేశించారు.

కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపూర్ మండలం ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ అబ్రహం లింకన్ ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారకులు కావద్దు

## -రైతులకు సూచించిన మదనాపూర్ ఎస్సై శేఖర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రోడ్లపై ధాన్యాన్ని ఆరపోసి వాహనదారుల మరణాలకు కారకులు కావద్దని మదనాపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు వరి పంట పొలాల్లో కల్లాలు చేసుకుని ధాన్యాన్ని ఆరపోసుకోవాలని లేదంటే మార్కెట్ యార్డుల్లో దొరికే నల్లటి కవర్లు కొనుగోలు చేసి పంట పొలాల్లోనే ధాన్య ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. పంట పొలాల్లో నూర్పిడి చేసిన ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా రోడ్లపైకి తరలించి ఆరబెట్టి రాత్రి సమయంలో నల్లటి కవర్లు కప్పడం వల్ల వాహనదారులు రోడ్డును గుర్తించక ధాన్యంపై వాహనాలు ప్రమాదాలకు గురై తీవ్ర గాయాల పాలవడంతోపాటు మరణాలకు దారితీస్తోందని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పెద్దలు రైతులు వద్దు రోడ్లపై ఆరపోయకుండా తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. పోలీసుల సూచనలను అతిక్రమిస్తూ రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నెల రోజులపాటు పోలీసు అమలు

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వనపర్తి జిల్లాలో నవంబర్ 1 నుంచి 30 వరకు 30, 30 (ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ప్రజాప్రతినిధులు, ప్రజానీకం ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగులు నిర్వహించి ప్రజాధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజానీకం, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు అర్థం చేసుకొని పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.



# దాతృత్వాన్నిచాటుకున్న డోర్నకల్ పోలీసులు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 04

డోర్నకల్ మండలం గొల్లచెర్ల గ్రామంలో రాములమ్మ అనే వృద్ధురాలు నా అన్నవారు లేక ఒంటరి జీవితాన్ని గడుపుతుంది. వృద్ధురాలి పరిస్థితి దహినీయంగా ఉందని తెలుసుకున్న డోర్నకల్ సీఐ రాజేష్,ఎస్సై వంశీధర్ స్వయంగా వృద్ధురాలు ఇంటికివెళ్లి నిత్యవసర సరుకులు అందజేశారు. ఎల్లప్పుడు మా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. పోలీసుల అందించిన సహాయ సహకారాలను చూసిన మండల ప్రజలు వారిని అభినందించారు...

# వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా కనీస మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కొత్తకోట మండలం కానాయపల్లిలో పి. ఏ .సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాన్ని, మదనాపూర్ మార్కెట్ యార్డులో ఐ.కే.పి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వరి ధాన్యం తమ శాతాన్ని, సన్న రకమా లేక దొడ్డు రకమా అనేది ఎలా తెలుసుకోవాలి అనే విషయాల పై కొనుగోలు కేంద్రాల సిబ్బందిని ప్రశ్నించారు. డిజిటల్ క్యాలిపర్ యంత్రం ఉపయోగించే విధానాన్ని పరిశీలించారు.

సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు రూ .2300 తో పాటు అదనంగా 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సన్న రకానికి తేమ శాతం 14 ఉండాలని అదే దొడ్డు రకం అయితే 17 శాతం తేమ కలిగి ఉండాలని సూచించారు. దొడ్డు రకం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 /- చెల్లించడం జరుగుతుంది. అయితె ఈ దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలను వేరుగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ధాన్యం వర్షానికి తడచిపోకుండ టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాల పై కొనుగోలు కేంద్రం రిజిస్టర్ నెంబరు, క్రమ సంఖ్య, సన్న రకం లేదా దొడ్డు రకం అనేది గన్ని బ్యాగుపై ముద్రించాలని సూచించారు. రైతు తెచ్చిన ధాన్యం ఏ రకం అయినదో క్రాప్ బుకింగ్ సమయంలో నమోదు చేసిన వివరాలతో సరిచూసుకోవాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# ఏడాదికాలంగా మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి



రాష్ట్ర వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచుల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వమే కొనసాగుతోంది అని పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని చూస్తుంది ప్రభుత్వం రాష్ట్రంలోని సమస్యలు గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు ఊరేగుతున్నారు అని సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు అని పల్లె ప్రగతి పేరిట మేము చేపట్టిన కార్యక్రమాననికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారు అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు స్వచ్ఛందంగా పెండింగ్ బిల్లులకోసం హైదరాబాద్ లో పెద్దమ్మ గుడి, బంజారాహిల్స్ వద్ద ధర్నా ఉండడం వల్ల ఆ ధర్నా కార్యక్రమం లో పాల్గొనకుండా ముందస్తుగా రాయపర్తి పోలీస్ స్టేషన్ లో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, కాట్రపల్లి మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గన్నరం మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్ లను అరెస్ట్ చెయ్యడం జరిగింది వీళ్లను పోలీస్ స్టేషన్ లో సంగిభావం తెలిపి, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చిన్నల రాజబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, పోగులకొండ వేణు, భాషణబోయిన సుధాకర్, అశ్రఫ్ పాషా, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, పనికర కుమార్ పాల్గొన్నారు.

# మాటేడు పాఠశాల విద్యార్థులకు టై-బెల్టుల పంపిణీ

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 04



మండలంలోని జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు శోభా బిక్షపతి సహకారంతో రూ.10 వేల విలువైన టై బెల్టులను లైన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ హన్మకొండ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో రాణించాలని, తల్లిదండ్రులను నిలబెట్టుకోవాలని జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండేటి ప్రభాకర్, లైన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ అధ్యక్షులు ఉమాదేవి, అడ్మినిస్ట్రేట్ సులోచన, కోశాధికారి శోభ బిక్షపతి, సభ్యులు ఎలిషా, ఉపాధ్యాయులు ప్రేమ లత, ఎల్లా గౌడ్, శ్రీధర్ రెడ్డి, సంజయ్ కుమార్, రాజు, సునీత, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో సినీ నటి అనసూయ సందడి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ప్రముఖ సినీ నటి అనసూయ సోమవారం వనపర్తిలో సందడి చేశారు. ఇటీవల కార్పొరేట్ వస్త్ర దుకాణాలను అధికంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తకోట రోడ్డులో మాంగళ్య వస్త్ర పరిశ్రమకు చెందిన కాసం వస్త్ర నిర్వాహకులు ఏర్పాటుచేసిన కార్పొరేట్ వస్త్ర షాపింగ్ మాల్ ను ఆమె ప్రారంభించారు. షాపింగ్ మాల్ ప్రారంభానికి అనసూయ రానుందని నిర్వాహకులు ఆటోలకు మైకులు తగిలించి వనపర్తి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దీంతో అనసూయను ఎందుకు జనాలు తండోపతండాలుగా రావడంతో కొత్తకోట రోడ్డు రద్దీగా మారి కాసేపు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో ఆమె కాసేపు ముచ్చటించారు.

# గ్రామ పంచాయితీ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) నవంబర్ : 4



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం జెఎసి మెరుపు ధర్నా చేయాలని పిలుపునివ్వడం జరిగనది..ధర్నాలో పాల్గొనకుండా తాజా మాజీ సర్పంచులను ప్రభుత్వం ఎక్కడికి అక్కడ ముందస్తు అరెస్టులు ఉదయం 5గం||లనుండి చేయడం జరిగినది.. ఈ సంధర్బంగా అరెస్ట్ అయిన తాజా మాజీ సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, పెద్ద గొల్ల శ్రీహరి, కుమార్ లు మాట్లాడుతూ ఇలా అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు అని, ఎన్నో ప్రయాసలు పడి గ్రామ అభివృద్ధి కి సహకరిస్తే ప్రభుత్వం మారగానే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం తగదని, చాలా మంది సర్పంచులు అప్పులు చేసి అభివృద్ధి చేసారని వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో లక్షల కోట్లు దోచే కార్యక్రమం పెట్టుకున్నారని, కాని మా బిల్లులు మాత్రం చెల్లించట్లేదని మొర పెట్టుకున్నారు.. మాకు చెల్లించిల్సిన నిధులు గత ప్రభుత్వం ట్రెజరీ లో ఉంచితే ఆ డబ్బులన్ని మంత్రుల ఖాతల్లోకి బదిలీ చేశారని తెలిపారు.. వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, కుమార్ లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# విద్యార్థులకు ఉద్యాన రంగంలో ఉజ్వల భవిష్యత్తు

## -తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి.

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



ఉద్యాన రంగంలో యువతకు, నిపుణులకు భవిష్యత్తులో ఉజ్వల అవకాశాలు ఉంటాయని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. సోమవారం మోజర్ల ఉద్యాన కళాశాలకు వచ్చిన ఆయన విద్యార్థులను, అధ్యాపక నిపుణులను ఉద్దేశించి మాట్లాడుతూ కోవిడ్ అనంతరం మానవ శరీర ఇమ్యూనిటీని పెంచేందుకు ఉద్యాన ఉత్పత్తులే కీలకమయ్యాయని తెలిపారు. ఇటీవల వివిధ అధ్యయన సంస్థలు సైతం ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే సరాసరిన రోజుకు 400 గ్రాములు పండ్లు, కూరగాయలు తీసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఖనిజ లవణాలు, విటమిన్ లకు కూరగాయలు, పండ్లు పుష్కల వనరులని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం నేపథ్యంలో ఉద్యాన విద్యార్థులకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యాన విద్య పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యాన అధికారులుగా నియమితులవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్షల ఎకరాల పామ్ ఆయిల్ తోటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో నర్సరీలు, పామాయిల్ తోటల నిర్వహణ, అలాగే పామాయిల్ పరిశ్రమలు వందలాది ఉద్యాన విద్యార్థులను నియమించుకున్నట్లు వివరించారు.

అలాగే ఉద్యాన పంటల ఆధారిత అంకుర సంస్థలు, స్టార్ట్ అప్స్ భారీగా మార్కెట్లో ఉన్నాయని స్వయం ఉపాధికి సైతం ఈ స్టార్ట్ అప్ లు దోహదం చేస్తున్నాయని అన్నారు. "వీటి స్థాపనకు సైతం ఉద్యాన విద్యల్లో డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులు విజయవంతంగా ముందుకు వెళ్తున్నారన్నారు. విజయవంతమైన ఎంటర్ప్రెన్యూనర్ కెరీర్ ప్రారంభించారని" వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.

సేంద్రీయ ఉద్యాన పంటల క్షేత్రాలకు కన్సల్టెన్సుగా, హోటల్స్, రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ రంగం, ఎయిర్పోర్ట్ సంస్థల్లో ల్యాండ్ స్కేప్ నిపుణులుగా, కంప్యూటర్ ఎయిడెడ్ డిజైనింగ్ ల్యాండ్ స్కేపింగ్ లలో ఉద్యాన విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజిరెడ్డి పేర్కొన్నారు.

అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉద్యాన విశ్వవిద్యాలయం, కళాశాలలు, డిప్లమా కాలేజీలు, ఇతర కళాశాలలో శాస్త్రవేత్తలుగా, ప్రొఫెసర్లుగా అవకాశం సైతం ఉన్నాయని అన్నారు. విత్తన పరిశ్రమ, పురుగుమందుల, తెగుళ్ల మందుల పరిశ్రమలో సైతం వీరికి అవకాశాలు మెరుగేనని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో రజత పతకాలు సాధించిన 'సిద్ధార్థ' స్కూల్ విద్యార్థులు.

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 04



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం సెయింట్ జాన్స్ హైస్కూల్లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వూషూ' రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు అండర్ 19 బాలుర 65కేజీల విభాగంలో శ్రీనాథ్, 60 కేజీల విభాగంలో మధు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో రజత పతకాన్ని సాధించారు. రాష్ట్రస్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం సిద్ధార్థ హైస్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, ప్రిన్సిపల్ జయప్రకాష్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్ సిబ్బంది ప్రభాకర్, కుమారస్వామి, భానుచందర్, కవిత, రమేష్, విజయ, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన విద్యార్థుల రాష్ట్రస్థాయి క్రీడలు

- బయలుదేరిన జోనల్ 5గిరిజన విద్యార్థులు
- సౌకర్యాలు ఏర్పాటు చేసిన డిటిడిఓ ఫిరంగి
- ప్రయాణాన్ని ప్రారంభించిన ఏసీఎంఓ తిరుపతయ్య
- రాష్ట్రస్థాయిలో ఆడనున్న 248 మంది జోనల్-5 విద్యార్థులు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 4:

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని సహక గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము నుండి అదిలాబాద్ జిల్లా ఉట్నూరు లో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన విద్యార్థుల క్రీడాకారుల టోర్నమెంట్ కు జోనల్ 5 ప్లేన్ ఏరియా ఐటిడిఏ 1 నుండి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 248 మంది గిరిజన క్రీడాకారులు తరలి వెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఫిరంగి ఆదేశాలతో నాగర్ కర్నూలు జిల్లా ఏసీఎమ్ఓ డి తిరుపతయ్య నాగర్ కర్నూల్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ మీ భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థుల రవాణా కోసం ట్రావెల్స్ ను, వారికి కావలసిన భోజన, వసతులను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి ఉపాధ్యాయాలను ఇన్చార్జిలను ఏర్పాటు చేసి అదేవిధంగా వారితోపాటు పీడీలను,డైలీవెజ్ వర్కర్లను అనుసంధానం చేసి రాష్ట్రస్థాయిలో జరిగే గిరిజన టోర్నమెంట్ లో జోనల్-5 నుండి క్రీడాకారులు వారి ప్రతిభను కనబరిచి అత్యధికంగా బహుమతులు గెలపొందాలని సూచించడం జరిగినది. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో జరిగే గిరిజన రాష్ట్ర స్థాయి క్రీడాకారుల టవర్నమెంట్ కు బయలుదేరే బస్సులకు నాగర్ కర్నూలు జిల్లా ఎసిఎమ్ఓ జెండాను ఊపి తథానంతరం బస్సులు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బయన్న, మల్లేష్, మాసమ్మ, వార్డెన్ పవన్ కుమార్, పీడీలు అంజయ్య, పెద్దయ్య, సుధీర్, రాజు నరేష్, వెంకటేష్, నాగజ్యోతి, అంజి, వర్కర్లు లాలయ్య, పర్వతాలు, చిట్టి, నాగలక్ష్మి, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.







# సేవచేయడమే మానవ ధర్మం..

**- రిటైర్డ్ ఐ.జి.రమణకుమార్**

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 04:


అరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్వర్గీయ కృష్ణ కుమారి స్మారక జాతీయ పురస్కారాల ప్రధాన సభ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఐ.జి. బి.వి.రమణకుమార్ మాట్లాడుతూ లయన్ అరిగపూడి కృష్ణకుమారి ,విజయ్ కుమార్ దంపతుల సేవలు అద్భుతం అన్నారు.శిర్డీ సాయితత్వం సేవలోనే ప్రతిఫలిస్తుందని తెలిపారు .తాను బాబా గుడికట్టంటి సేవలు చేస్తున్నట్టు రమణకుమార్ చెప్పారు.మరో అతిథి జస్టిస్ టి.రజని మాట్లాడుతూ మహిళలు నాటి నుండి నేటి వరకు అన్ని రంగాలలో మగవారికి దీటుగా రాణిస్తున్నారని వారి సేవలను మరింత వినియోగించుకునేందుకు కళా సాహిత్య సేవా రంగాలలో మహిళలకు మరింత సముచిత స్థానం కల్పించాలని జస్టిస్ టి రజిని కోరారు. అంతేకాకుండా లయన్ కృష్ణకుమారి విజయ్ కుమార్ దంపతుల సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని అన్నారు. రాధాకుసుమ,పద్మశ్రీలత, శ్రీ పేరీలు నిర్వహించిన కవి సమ్మేళనం ఆహుతులను అలరించింది.. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళా సాహిత్య జర్నలిజం, సేవ రంగాలలో రాణిస్తున్న వారికి కృష్ణకుమారి జాతీయ స్మారక పురస్కారాలు ముఖ్య అతిథుల చేత డా.రామకృష్ణ కోడూరి, భగీరథ, గీతాంజలి,రామచంద్రనాయక్,వలేటి శ్రీనివాస్, కె.అల్పనజ్యోతి, రాంబాబు, శ్రీరాం దత్తి,డా.రఘు ఆరికపూడి, జానమద్ది విజయ్ భాస్కర్ లకు అందజేశారు. . వీరితోపాటు కవులకు కృష్ణకుమారి జాతీయ స్మారక పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, జస్టిస్ బి చంద్రకుమార్, విశ్రాంత ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ ఎం నరసింహప్ప, రిటైర్డ్ ఐ. జి. బి. వి. రమణ కుమార్, తెలుగు వన్ ఛానల్ యం.డి కంఠంనేని రవిశంకర్,ఆంధ్రప్రభ ఎడిటర్ వై.యస్.ఆర్ శర్మ,ప్రముఖ నవలాకారులు భగీరథ, కవులు డా.జెల్ది విద్యాధర్,డా.నాళేశ్వరం శంకరం తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ సెక్రటరీ కళావతిపై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 4:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటమండలం పలకపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా గతంలో పనిచేసిన కళావతి పైన గ్రామస్తులు కలెక్టర్కు కంప్లైంట్ చేశారు. కళావతి 2021 నుండి 2022 మే వరకు పలకపల్లిపంచాయతీరాజ్ సెక్రెటరీగా పనిచేశారు. అయితే దాదాపుగా 35 లక్షలకు పైగా అవినీతి చేశారని, 14,15, ఫైనాన్స్ నిధులను నిధులను పూర్తిగా తన కుటుంబ సభ్యులకు కావలసిన వారికి బ్యాంకు ఖాతాలో వేసి డ్రా చేసినట్లు ఆధారాలతో సహా ఆమెపై కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కళావతి ఆదాయానికిమించిన అనేకమైన ఆస్తులు అక్రమంగా సంపాదించిదని ప్రజలు ఆరోపించారు. తన భర్త ద్వారా చిట్టీల వ్యాపారము రియల్ ఎస్టేట్ వడ్డీల వ్యాపారము చేయిస్తున్నది. మాజీ సర్పంచ్ వెంకటయ్య, జె రాజు, జి.ప్రశాంత్ కుమార్(హైకోర్టున్యాయవాది), శంకర్, శ్రీకాంత్ మార్కం.రాములు, ప్రజావాణి ద్వారా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చినా కూడా తన పలుకుబడితో పలువురు స్థానిక రాజకీయ నేతల అండదండలతో మభ్య పెట్టారని అధికారులు చెబుతున్నారు. కావున యిలాంటి ఆదికారులపై నిరంతర పర్యవేక్షణ లేకనే ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలోని ప్రతి శాఖలో ఇలా జరుగుతున్నాయని, యిలాంటి అధికారులు లంచాల విషయం లో పట్టుబడితే వారిని ఉద్యోగం నుంచి తొలగించి వేయాలని మెజార్టీ ప్రజల అభిప్రాయం. అలా చెయ్యడం లేదు కాబట్టేలక్షలు, కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలుఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యిలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






# అమ్మానాన్నను కోల్పోయిన చిన్నారులు

**- మానవత్వాన్ని చాటుకున్న వావిలాల గ్రామస్తులు**
**- బొందడ ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపకులు రాఘవేంద్రరావు లక్ష ఇరవై ఐదువేల రూపాయలు నగదు సహాయం**

నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి మచ్చ శ్రావణ్ పాలకుర్తి



పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన రెడ్డి మల్ల నరేష్ శారద దంపతులకు ఇద్దరు పిల్లలు వర్షిత్(12) శ్రీవల్లి (09) గత ఐదు సంవత్సరాల క్రితం తండ్రి నరేష్ అనారోగ్యంతో చనిపోగా తల్లి శారదా పిల్లలకు నాన్నలోని లోటు తీర్చుకుంటూ కూలికో నాలికపోయి పిల్లలను పోషిస్తూ జీవనం సాగిస్తూ ఉండేది ఇంతలోనే ఆ దేవుడి కన్ను వాళ్ళ కుటుంబం పై పడింది కిడ్నీ సమస్యతో మంచాన పడిన శారద వైద్యం చేయించుకునే స్తోమత లేక ఇటీవల కన్ను మూసింది. వావిలాల గ్రామవాసులే తలో చేయి వేసి అంత్యక్రియలు చేయాగ గ్రామస్తులందరూ కలిసి గొప్ప హృదయంతో వారి కుటుంబానికి లక్ష 50 వేల రూపాయలను అందించగా యువకులు ఈ విషయాన్ని హైదరాబాద్ బోదడ ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపకులు రాఘవేంద్ర రావు గారికి చెప్పగా వారు మానవతా దృప్రదంతో లక్ష 25 వేల రూపాయలను సాయం చేశారు ఇలాగే ఇంకెవరైనా దాతలు ఉంటే ఆర్థిక సాయం చేయగలరని వావిలాల గ్రామస్తులు తెలియజేశారు ఈ కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వమే ఆర్థిక సాయం చేసి చదివించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఖమ్మం బ్యూరో, (తొలిక్రాంతి)-నవంబర్ 04:

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్ నగర్, నెంబర్-10 నందు టియుఎఫ్ ఐడిసి నిధులు కోటి 75లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడు తూ.. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం, లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. డ్రెయిన్ల పై షాపు లు, ఆక్రమణలు చేపట్టవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయ న్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమనలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని, మున్నేరు వరదలకు కారణం ఇదేనని అన్నారు. చేసే పని పది కాలాల పాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారిన పడరని, ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ నగరపాలక సంస్థ కమీషనర్ డా.పి.శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనను బద్నాం చేయాలనుకుంటున్నారు

హైదరాబాద్ ప్రతినిధి, (తొలిక్రాంతి)-నవంబర్ 04:

నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని దాదాపు కోటిన్నర మంది జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన మూసీ ప్రక్షాళనను అన్యాయంగా అడ్డుకొని తమను బద్నాం చేయాలని చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విపక్షాలపై మండిపడ్డారు. అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని, లేదంటే మూసీ మురికి ప్రజలను మరింత పీడిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే ఇక రాజకీయాల్లో కొనసాగడం వృథా అన్నారు. కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ఆ నదుల నీళ్లతో వ్యవసాయం చేస్తుంటే మూసీ పరీవాహక ప్రాంతంలోని నల్గొండ ప్రజలు మురికి నీటిని ఎందుకు వాడుకోవాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళన కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని విమర్శించారు. దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు కాళ్లు, చేతులు వంకరలు పోయి, క్యాన్సర్ వంటి జబ్బులతో చచ్చిపోతుంటే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.

# లంబాడీ మాతృభాష స్థానంలో గోర్ బోలి అని నమోదు చేయించుకోండి

**- భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చుదాం**
**- మాతృభాష గోర్ బోలికీ అధికారికంగా గుర్తింపు తెద్దాం**
**- గిరిజన సేవా సంఘం ప్రచార కార్యదర్శి ఆర్ భరత్**



అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ లంబాడీ ప్రజానీకానికి అచ్చంపేట గిరిజన సేవా సంఘం ప్రచార కార్యదర్శి ఆర్ భరత్ ప్రకటన ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 6వ తారీఖు నుండి 26వ తారీఖు వరకు నిర్వహించబోయే సామాజిక ఆర్థిక కుల జనాభా గణనలో భాగంగా ప్రతి లంబాడీ సోదరుడు గ్రహించవలసిన కొన్ని విషయాలు అనగా కుల గణన ఫాం లో సీరియల్ నంబర్ 10లో మాతృభాష వివరాలు అనే పట్టిక ఉంటుంది, ఆ పట్టికలో లంబాడీ భాష 4 స్థానంలో ఉంటుంది. ఇంటింటికీ సర్వే అధికారులు మన దగ్గరికి వచ్చినప్పుడు నాలుగో అంకెలో గల లంబాడీ భాష పక్కన గోర్ బోలీ అని చెప్పి సర్వే అధికారితో తప్పక రాయించాలి, ఇది ప్రతి బంజారా బిడ్డ గ్రహించాలి. ఇలా మన కుటుంబంలో ప్రతి ఒక్కరూ రాయించడం వలన గోర్ బోలీ భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చుటకు ఆస్కారం ఉంటుంది, తద్వారా గోర్ బోలీ అనే భాషకు అధికారికంగా గుర్తింపు వస్తుంది.ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా పిలవబడుతున్న మన భాషకి దేశ వ్యాప్తంగా మనందరి మాతృభాష గోర్ బోలీకి అధికారికంగా గుర్తింపు లభిస్తుంది అని తెలియజేయడం జరిగినది.

# మెదక్ చేగుంట రహదారిపై వడ్లు కొనాలని రైతుల ధర్నా

(నేటి ఫోకస్ న్యూస్), మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి-నవంబర్ 4:

మెదక్ ఎమ్మెల్యే సొంత గ్రామమైన కొర్విపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతుల ధర్నా ఎమ్మెల్యే సొంత గ్రామమైన కొర్విపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు మెదక్ చేగుంట రహదారిపై ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. దాదాపుగా ధాన్యం కల్లాలకు వచ్చి 15 నుంచి 20 రోజులు గడుస్తున్నా ఇంకా వార్డ్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని కొన్ని ప్రాంతాలలో ప్రారంభించి కొబ్బరికాయ కొట్టినప్పటికీని ధాన్యం సేకరణ జరగడంలేదని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లతో పాటు, దొడ్డు వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వడ్ల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని నిన్న మొన్న కురిసిన అకాల వర్షాల కారణంగా మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం అక్కడికి ఎస్ఐ నారాయణ గౌడ్ వచ్చి రైతులను సముదాయించడం జరిగింది. బాలమల్లు, బాలయ్య, బానోతు బిక్షపతి, ముత్తగళ్ళ కుమార్, మాద రాము, ఎల్లం పాల్గొన్నారు.

